# కుప్పంలో ఏకపక్షంగా గెలుపు సాధించాలి



కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త

- ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం
- సిఎం చంద్రబాబుతోనే కుప్పం అభివృద్ధి - పికెఎం ఉడా ఛైర్మన్!!

కుప్పంలో ఈసారి జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఏకపక్షంగా విజయం సాధించాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం కుప్పం బస్టాండులో జరిగిన విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. 37 ఏళ్లుగా సిఎం చంద్రబాబునాయుడు కుప్పం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కుప్పం అంటే, కుప్పం ప్రజలంటే ఆయనకు ఎంతో అభిమానమన్నారు. కుప్పాన్ని ఓ ప్రయోగశాలగా మార్చారన్నారు. రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్నా తొలుత కుప ్పంలోనే అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. సిఎం చంద్రబాబు కుప్పానికి వేలకోట్లతో పరిశ్రమలు తెస్తున్నారన్నారు. త్వరలోనే ఎయిర్‌పోర్టుతో పాటు మరో విశ్వవిద్యాలయం సైతం రాబోతుందని పేర్కొన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీని గెలుపుతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ కుప్పం ప్రాంతం సిఎం చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి చెందుతుందని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. సిఎం సతీమణి నారా భువనమ్మ సైతం కుప్పం ప్రజలంటే ఎంతో అభిమానించడంతో పాటు ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అలాంటి కుటుంబానికి మరింత అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**తెదేపాలో కోవర్టులు ఉన్నారు :**

జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం మాట్లాడుతూ తెదేపాలో సైతం కోవర్టులు ఉన్నారని సమావేశంలో పేర్కొన్నారు. ఉదయం టిడిపి, రాత్రయితే వైకాపాతో కొందరు అంటకాగుతుంటారని వ్యాఖ్యానించారు. అలాంటి వారిని వదిలిపెట్టరాదని పేర్కొన్నారు. ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ వైకాపా నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడడం తగదన్నారు. కుప్పం మండల వైకాపా కన్వీనర్ ఇంట్లోనే నలుగురికి పదవులు ఉన్నాయని అలాంటి వారు సామాజిక న్యాయం గురించి మాట్లాడడం తగదన్నారు. సామాజిక న్యాయం చేసేది తెదేపాయేనన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి ప్రసంగించారు. సిఎంపిఎ శ్రీకాంత్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కోఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఏరియా ఆస్పత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, మండల అధ్యక్షులు రాజగోపాల్, ఉదయ్, సుబ్బు, వెంకటరమణ,జనసేన నరేష్, బిజెపి తులసినాథ్, వేదశ్రీ,బాలు, ఉమాపతి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో ఉత్తమమార్కుల సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు

పెద్దపంజాణి, జూన్ 17 ప్రభాతవార్త:



మండలంలోని శంకర్రాయలపేట జెడ్పీహైస్కూల్లో 25-26విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమమార్కులు సాధించిన విద్యార్థులకు ఏఎంసీ డైరెక్టర్ శంకరప్ప వాల్మీకి సేవాసంఘం తరుపున విద్యార్థులకు నగదుబహుమతులు అందించారు. ఎస్. ఆర్. పేట జెడ్పీహైస్కూల్లో మెదటిర్యాంకు సాధించిన లాస్యాకు 3000,రెండో ర్యాంకు సాధించిన శిరీషాకు 2000,ఎంజెపీ స్కూల్లో పదోతరగిలో మెదటిర్యాంక్ సాధించిన అమృతకు 3000 రెండోర్యాంకు సాధించిన ఇందుకు 2000 వేలరూపాయల చొప్పున నగదు బహుమతులను అందజేశారు.ప్రతిభచూపిన విద్యార్థులకు తమవంతు సహాయసహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ శంకరప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్రాయలపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్‌రెడ్డి పాఠశాల సిబ్బంది, ముఖ్యఅథిదులుగా న్యాయవాది ఎల్ భాస్కర్,ఓ.గంగప్ప,డా॥ఎస్. సుబ్రమణ్యం, జయచంద్ర, నరసింహులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం సిఎం చంద్రబాబు లక్ష్యం

– ఐటిడిపి అధ్యక్షుడు గుణశేఖర్

కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త



రైతుల సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యం అని ఐటిడిపి మండల అధ్యక్షుడు గుణశేఖర్ పేర్కొన్నారు. బుధవార ం కొటాలూరు పంచాయతీలో రైతులకు రాయితీతో కూడిన వేరుసెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సిఎం చంద్రబాబు కృష్ణాజలాలు తీసుకొచ్చి చెరువులు నింపుతున్నారన్నారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా రాయితీలు అందిస్తున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు పుష్ప, యూనిట్ ఇన్‌చార్జ్ సంజీవరాజులునాయుడు, పార్టీ అధ్యక్షుడు పొన్నువేలు, పంచాయతీ ఐటిడిపి అధ్యక్షుడు రాజవేలు, బూత్ ఇన్‌చార్జ్ శంకర్, రామూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా కెఐసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ జన్మదినవేడుకలు

– విద్యార్థులకు నగదుబహుమతులు.. ప్రజలు..పిల్లలకు అన్నదానం !!

కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త



కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్‌ఛైర్మన్, విద్యా సేవా తపస్వి డాక్టర్ సునీల్‌రాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెఐసిలో ఈసందర్భంగా బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ సమక్షంలో కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి పంచారు. బోధన, బోధనేతర సిబ్బంది వైస్‌ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం కుప్పం ప్రాంతంలోని సుమారు యాభై ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో 2025-26లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే శెట్టిపల్లిలోని విక్టరీ బధిర పాఠశాలలో విద్యార్థులకు, అన్న క్యాంటీన్‌లో పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, హెచ్ఒడిలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పనకు చర్యలు

శాంతిపురం, జూన్ 17 ప్రభాతవార్త



దండికుప్పం పంచాయతీ నల్లరాళ్లపల్లిలోని ఎన్టీ ఆర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కాలనీవాసులతో మాట్లాడారు. విద్యుత్ స్థంభాలు అందుబాటులో ఉన్నాయని వైర్లు, ఇతర పరికరాలు అవసరం అని వాటికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే మట్టిరోడ్డును చదును చేయిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రవినాయక్, నేతలు పద్మనాభం, గజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు..పెన్నులు పంపిణీ

శాంతిపురం, జూన్ 17 ప్రభాతవార్త



మండలంలోని కెనమాకులపల్లి పంచాయతీ బోయనపల్లి పాఠశాలలో చదివే విద్యార్థులకు స్వచ్ఛరథం ద్వారా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేపట్టినట్లు ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ తెలిపారు. విద్యార్థులనుంచి 80కిలోల పాతపుస్తకాలు, పేపర్లు సేకరించి వాటి విలువకు తగిన కొత్త పుస్తకాలు, పెన్నులు అందించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వాతి,డి.ఎంపిడిఓ రవినాయక్, యూనిట్ ఇన్‌చార్జ్ జయరాంరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ సుబ్రమణ్యంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ :

## 20న బిసీ కమీషన్ రాక

చిత్తూరుహెల్త్, జూన్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి అంకితభావ కమీషన్ ఈ నెల 20వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఇతర అధికారుల బృంద సభ్యులు జిల్లాలో పర్యటించి స్థానిక సంస్థల రిజర్వేషన్లపై పిటీషన్లు, వినతులను బిసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారన్నారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో బహిరంగ విచారణ నిర్వహిస్తారని, అలాగే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బిసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల నిష్పత్తిని శాస్త్రీయంగా, సమగ్రంగా నిర్ధారించడానికి ఈ కమీషన్ పని చేస్తోందన్నారు. అలాగే ఈ కమీషన్ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనంపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయనుందన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



పెనుమూరు, జూన్ 17 ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబంకు అండగా నిలిచిన అతని సహచరుల ఉదంతం ఇది. స్నేహంలోనే కాదు స్నేహితుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే అతని కుటుంబానికి తాము అండగా నిలుస్తామని స్నేహితులు నిరూపించారు. పెనుమూరు మండలం గాంధీపురం గ్రామంకు చెందిన అనిల్‌కుమార్(37) ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అనిల్‌కుమార్‌తో 2004-05 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన స్నేహితులు అతని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఒక స్నేహితుడు మృతి చెందడంతో మిగిలిన స్నేహితులందరు కలిసి చందాలు వేసుకుని రూ.55 వేల వరకు వసూలు చేశారు. ఈ మేరకు మృతి చెందిన స్నేహితుడు అనిల్‌కుమార్ కుటుంబసభ్యులను స్నేహితులు అందరు కలిసి బుధవారం రూ.55 వేలను అందజేశారు. మృతి చెందిన తమ స్నేహితుడు అనిల్‌కుమార్‌కు ఇద్దరు పిల్లలు వున్నారని, వారి భవిష్యత్తుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి అండగా నిలుస్తామని అనిల్‌కుమార్ స్నేహితుడు రోహిత్‌రెడ్డి పేర్కొన్నాడు. సహాయం చిన్నదైనా స్నేహితులందరు కలసికట్టుగా తలపెట్టిన ఈ సేవాధృక్పదం చూసి పలువురు ప్రసంశించారు.

## కుప్పంలో కూటమి శ్రేణుల భారీ ర్యాలీ

కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త




కుప్పం పట్టణంలో బుధవారం తెదేపా, జనసేన, బిజెపి కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక శ్రీ తిరుపతి గ ంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వరకు నేతలు, కార్యకర్తలు పార్టీల జెండాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుప్పాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సిఎం లక్ష్యం

– ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు

కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త



కుప్పం నియోజకవర్గాన్ని అని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యం అని చిత్తూరు ఎంపి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కడ కార్యాలయంలో కుప్పం రూరల్ మండలానికి మంజూరుచేసిన కాంపాక్టర్ వాహనాన్ని ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఏ శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు ప్రారంభించారు. తడి, పొడి చెత్తసేకరణకు ట్రక్కులను తీసుకురావడం సిఎం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనమన్నారు. కుప్పంను అంతర్జాతీయ ప్రమాణాలతో సిఎం తీర్చిదిదు ్దతున్నారన్నారు. ఇప్పటికే కుప్పం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. సిఎం మార్గనిర్దేశంలో పనిచేస్తూ కుప్పం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఎంపి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ఎంపిడిఒ రాజే ంద్ర ప్రసాద్,క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, జనసేన నరేష్ పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

– కార్పోరేషన్ డైరెక్టర్ మణి



**కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతులకు సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మొదలియార్ కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి పేర్కొన్నారు. బుధవారం చెక్కునత్తం రైతు సేవా కేంద్రంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, నేతలు మునిరత్నం, బీరప్ప, బాలు, వినోద్, తిమ్మప్ప, వెంకటాచలం, మాదేష్, రమేష్ పాల్గొన్నారు.

# రూ.3కోట్లతో సంతపేట-చవటపల్లి రోడ్డుకు భూమిపూజ



చిత్తూరురూరల్, జూన్ 17 ప్రభాతవార్త:

చిత్తూరు అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, ఎన్ని అవాంతరాలు ఎదురవుతున్నా రోడ్ల అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. బుధవారం ఉదయం సంతపేట ముత్యాలమ్మ గుడి వద్ద సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కూటమినాయకులతో కలసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. సంతపేట, చవటపల్లి ప్రజలు ఈ రోడ్డు నిర్మాణం కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారనీ, స్థానిక భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో సిమెంట్‌రోడ్డు వేస్తేనే రోడ్డు నిలుస్తుందనే ఉద్దేశంతో కాస్త ఆలస్యమైనా 15వ ఆర్థికసంఘం నిధుల నుచి రూ. 3కోట్ల మేర నిధులు కేటాయించినట్లు తెలిపారు. గత రెండేళ్లలో సంతపేట ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రధానంగా సెంట్రల్ లైటింగ్, గాంధీరోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. కొత్తగా మంజూరైన కేంద్రీయ విద్యాలయాన్ని సంతపేట ప్రాంతంలో నిర్మిస్తున్నామని, స్థానిక ప్రజల నీటి అవసరాల కోసం పెద్ద ట్యాంకు లైవ్‌లైన్ పనులు పూర్తి చేశామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు అండగా నిలబడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనరు నరసింహప్రసాద్, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, తెదేపా పరిశీలకులు పురిమిట్ల కుమారి, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంహెచ్‌వో డా.లోకేష్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, నాయకులు రాజేష్‌కుమార్‌రెడ్డి, అముద, నరేష్, క్లస్టర్, డివిజన్ ఇన్‌చార్జీలు, నగర డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## కృష్ణమ్మ కొండకు మహర్దశ

రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం!!

వి.కోట, జూన్ 17 ప్రభాతవార్త:



పాముగానిపల్లి పంచాయతీ పరిధిలోని కృష్ణమ్మ కొండను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. కొండపైకి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మొదటి విడతగా రూ.5 లక్షలు మంజూరయ్యాయని, బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని చెప్పారు. కుప్పం సహా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, భక్తుల వినతుల మేరకు మొదట మట్టి పనులు,రెండో విడతలో సిమెంట్ రోడ్డు పూర్తి చేస్తామని వివరించారు.గతంలోనే కొండపై నీటి వసతి కల్పించిన చైర్మన్‌ను స్థానికులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సాంఘిక సంక్షేమ శాఖ సలహా మండలి సభ్యుడు అమర్నాథ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచులు మహేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,చుట్టుపక్కల గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## నకిలీ ఫోన్‌కాల్స్‌తో మోసపోవద్దు

మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

పలమనేరు, జూన్ 17 ప్రభాతవార్త:



నకిలీ ఫోన్‌కాల్స్ నమ్మి మోసపోవద్దని పలమనేరు పట్టణ ప్రజలు అప్రమత్తంగా వుండాలని మున్సిపల్ కమీషర్ రమణారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు మున్సిపల్ అధికార్లు మంటూ 9440795840 అనే నంబరుతో ఫోన్‌చేసి ఆస్థిపన్ను ఇతర మున్సిపల్ ట్యాక్సులు చెల్లింపులు చేయాలని నమ్మిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇవన్నీ ఫేక్ కాల్స్ ఇలాంటి వాటికి నమ్మవద్దని ఎవరైనా మున్సిపల్ ట్యాక్సులు, ఫీజులు చెల్లించాల్సి వస్తే నేరుగా మున్సిపల్ కార్యాలయం లేదా సంబంధింత సచివాలయాల్లో చెల్లించి రసీదు పొందాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలు ఫోన్‌కాల్స్ నమ్మి ఆన్‌లైన్ ద్వారా లేదా ఇతరత్రా డబ్బులు చెల్లిస్తే ఇందుకు మున్సిపాల్టీ బాధ్యత వహించదని హెచ్చరించారు.

## ఓటర్ల పేర్లు తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు, జూన్ 17 ప్రభాతవార్త:



ఓటరు లిస్టులో పేర్లు తొలగింపుపై అప్ర మత్తంగా వుండాలని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్ పేరుతో ఓటర్ల తొలగిం పుకు సన్నద్ధమౌతోందని ఇందులో ఎప్పుడు, ఎవరి పేరు ఎప్పుడు తొలగిస్తుందో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు సర్ పేరుతో భారీ ఎత్తున ఓట్లు తొలగించడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. త్వరలో బిఎల్‌ఓలు ఇంటింటి సర్వేకు వస్తారని 2002 సంవత్సరం ఓటరు లిస్టు ప్రకారం ఓటర్లుగా వున్న ఇంటి యజమానితో పాటు ఇతర సభ్యుల పేర్లు తెలియజేస్తారని ఒకవేళ లిస్టులో పేరు పోతే ఓటరుగా అర్హత కోల్పోతారని హెచ్చరించారు. ఇంటిలో ఎవరైనా మృతిచెందిన వారు లేక ఇల్లు వదలి వెళ్ళి ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి పేర్లు మాత్రమే తొలగించాల్సి వుంటుందన్నారు. ఐతే స్థానిక తెలుగుదేశం నాయకుల సూచనల మేరకు వైసిపి కార్యకర్తల పేర్లు తొలగించే అవకాశం ఉందని తెలిపారు. కావాలని కక్ష పూరింతంగా పేర్లు తొలగిస్తే వెంటనే బిఎల్‌ఓలను నిలదీసి తిరిగి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కొత్తగా ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకునే వారు బిఎల్‌ఓలు వచ్చినపుడు వారి సూచనల మేరకు ఇందుకు సంబంధించిన ఆధారాలు సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## 19న ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

పలమనేరు, జూన్ 17 ప్రభాతవార్త:

పలమనేరు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ కేసుల్లో పట్టుబడిన వివిధ రకాల 27 వాహనాలకు ఈ నెల 19 న ఉదయం 10 గంటలకు స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహిస్తామని ఎక్సైజ్ సిఐ భాగ్య ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణ కిషోర్ ఆదేశాల మేరకు ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా డిపాజిట్ రుసుం చెల్లించి వేలం పాటల్లో పాల్గొనాలని సూచించారు.

## ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు

రామకుప్పం, జూన్ 17 ప్రభాతవార్త



స్థానిక శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ పునర్నిర్మాణం చేపడు తున్న పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప, ఇతర అధి కారులు పరిశీలించారు. బుధ్ వారం ఆల య నిర్మాణం రాతి కట్టడాల నాణ్యతతో నిర్దేశించిన సమయానికి కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఇ శేఖర్, ఎస్ ఈ సతీష్, డి ఈ జనార్ధన్, ఏఈ ఆనంద్, దుర్గా ప్రసాద్ రవితేజ పోతినేని ప్రసాద్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై జంట ఏనుగులు దాడులు

రామకుప్పం, జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఎస్.గొల్లపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో పంటలపై జంట ఏనుగులు దాడులు చేశాయి. మంగళవారం రాత్రి మామిడి తోటలోని కొమ్మలు విరిచి కాయలను నేలరాల్చాయి. గత మూడు రోజులుగా ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ ప్రాంతం నుంచి ఏ గ్రామం వైపు ఏనుగులు వస్తుందోనని పంట పొలాల వైపు వెళ్లేందుకు జంకుతున్నారు. ప్రభుత్వం త్వరి తగితన సోలార్ కంచె, కందకాలు మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల కోరుతున్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, జూన్ 17 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు మదనపల్లెకు చెందిన మురళీధర్ అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత ్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

యాదమరి, జూన్ 17 ప్రభాతవార్త:



మండలంలోని కోణాపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండెక్టర్ ఎస్.కుమార్, అతని సతీమణి జి.విజయలక్ష్మిలు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కోణాపల్లి ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు చదువుతుండగా వీరికి చదువుకు అవసరమైన 20 వేల రూపాయల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్లు, షార్ప్‌నర్లు, నేమ్ స్టిక్కర్లను ఆర్టీసీ కండెక్టర్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆర్టీసీ కండెక్టర్ ఎస్.కుమార్ ఆకాంక్షించారు.

## ఆటో డ్రైవర్లతో జన విశ్వాస్ కార్యక్రమం



శాంతిపురం, జూన్ 17 ప్రభాతవార్త

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో బుధవారం రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ ఆటో డ్రైవర్లతో జన విశ్వాస్ కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా ఆటో డ్రైవర్ల వాహనాల పత్రాలు పరిశీలించారు. రోడ్డు భద్రత నియమాల గురించి తెలిపారు. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వాడరాదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణీకుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రైతుసేవా కేంద్రాల్లో ఎరువుల పంపిణీ

శాంతిపురం, జూన్ 17 ప్రభాతవార్త



రైతుల పంటలసాగుకు అవసరమైన ఎరువులను రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని ఎఓ పద్మజ పేర్కొన్నారు. బుధవారం దండి కుప్పంలో ఎపిఐఎంఎస్, ఐఎఫ్ఎంఎస్ ద్వారా యూరియా, డిఎపి ఎరువుల పంపిణీ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎస్‌కె సిబ్బంది లాగిన్‌లో రైతులు తమ పంటసాగు వివరాలు నమోదు చేసుకుని అవసరమైన ఎరువులు పొందవచ్చున్నారు. మండలానికి 210 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు వచ్చాయని ఇంకా 1200 క్వింటాళ్ల మేర సరఫరా కావాల్సి ఉందన్నారు.

## ఐసీడీఎస్ పుత్తూరు ప్రాజెక్టుకు నూతన సీడీపీవోగా బాధ్యతల స్వీకరణ



పుత్తూరు రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:

సమగ్ర శిశు అభివృద్ధి సేవల(ఐసీడీఎస్) పుత్తూరు ప్రాజెక్టుకు నూతన శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సీడీపీవో)గా ఎన్.జ్యోతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ పర్యవేక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నూతన సీడీపీవోని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సీడీపీవో మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషణ, ఆరోగ్యం, ప్రాథమిక విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, పర్యవేక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ స్పందనరెడ్డిని కలసిన తెలుగు తమ్ముళ్లు

కేవీబీ పురం, జూన్ 17 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలానికి నూతనంగా నియమితులైన తహసీల్దార్ స్పందనరెడ్డిని మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సన్మానించారు. బుధవారం కేవీబీ పురం తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బి.రామాంజులనాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు విభాగం అధ్యక్షుడు, కేవీబీ పురం మండల క్లస్టర్-4 ఇన్‌చార్జి కనపర్తి గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజల తరపున నూతన బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల బీసీసెల్ అధ్యక్షులు రామ చంద్రయ్య, కేశవనాయుడు, ముని దామురెడ్డి, ఆరె సురేష్, నాథమునిరెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సి.రామాపురంలో వైభవంగా "గంగజాతర"

రామచంద్రాపురం, జూన్ 17 ప్రభాతవార్త:



సి.రామాపురంలో బుధవారం అంగరంగ వైభవంగా గంగజాతర వేడుకలను గ్రామపెద్దలు జరిపించారు. అమ్మవారికి ఎంఎల్ఏ పులివర్తి నాని పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాత రను పురస్కరించుకుని నడివీధి గంగమ్మకు పసుపు కుంకుమ వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గ్రామస్తుల డిమాండ్

కుప్పం, జూన్ 17 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం గోకార్లపల్లి బిట్ 2గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే నెం 6/4,6/5లో వ్యవసాయ భూమికి వాగు, వంక జమీందారు కాలం నాటి నుంచే ఉందని గ్రామస్తులు మురుగేష్, సునీత, సురేష్ పేర్కొన్నారు. రాజు కాలువకు చెందిన సుమారు 90సెంట్ల భూమిని శీగలపల్లికి చెందిన మాజీ వాలంటీర్ సోమశేఖర్ ఆక్రమించాడని ఆరోపించారు. భూమివైపు ఎవరూ వెళ్లకుండా రాత్రికి రాత్రే చెట్లు నాటించారని అడిగితే తమపై దౌర్జన్యంకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంగా కడ పి.డి., ఆర్డీఓ, జననాయకుడు పోర్టల్‌లో సైతం ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయంగా ఆర్డీఓ స్పందించి భూసర్వేకు ఆదేశించినా గుడుపల్లె తహశీల్దార్ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంగా తనకు సంబంధం లేదనడం భావ్యం కాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత: టీటీడీ జేఈవో

తిరుపతి విద్య, జూన్ 17 ప్రభాతవార్త




ప్రతిరోజూ యోగాను దిన చర్యలో భాగంగా చేసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మ విశ్వాసం, ధైర్యం పెంపొందుతాయని టీటీడీ జేఈవో డాక్టర్ శరత్ తెలిపారు. టీటీడీ ఆరోగ్యానంద కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్వీడబ్ల్యు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ ఉద్యోగులకు ఈ నెల 7వ తేదీ నుంచి 21వ తేదీ వరకు 15 రోజుల పాటు యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు మనస్ఫూర్తిగా యోగాభ్యాసం చేస్తే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబ జీవితంలో ఆనందం, సౌఖ్యం నెలకొంటాయని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొంటున్న ఉద్యోగులు ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్న యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వెల్ఫేర్ డిప్యూటీ ఈవో ఆనందరావు, ఎస్వీడబ్ల్యు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలు

తిరుపతి విద్య, జూన్ 17 ప్రభాతవార్త

గత నెల 21వ తేదీ నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను గురువారం విడుదల చేయనున్నట్లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు తెలిపారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ ఫలితాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు రికార్డు స్థాయిలో సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు. సుమారు 34,380 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెగ్యులర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ఈ పరీక్షలు మరో అవకాశంగా నిలిచాయి. ఇదిలా ఉండగా, మరో రెండు రోజుల వ్యవధిలో ఏపీ ఈఏపీసెట్-2026 ఫలితాలను కూడా విడుదల చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈఏపీసెట్ ర్యాంకుల నిర్ణయంలో ఇంటర్మీడియట్ మార్కులకు 25 శాతం వెయిటేజ్ పరిగణనలోకి తీసుకోనున్న నేపథ్యంలో సప్లమెంటరీ ఫలితాల విడుదల అనంతరం ఈఏపీసెట్ ఫలితాలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ ర్యాంకులు కీలకం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సప్లమెంటరీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇంటర్ మార్కులు కూడా ఈఏపీసెట్ ర్యాంకుల లెక్కింపులో పరిగణనలోకి రానున్నాయి. అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ఫలితాల వివరాలు, వెబ్‌సైట్ లింకులను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విడుదల చేయనుంది.

## ఇసుజు వాహనాలకు ప్రీమాన్సూన్ నిర్వహణ సేవలు

తిరుపతి విద్య, జూన్ 17 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా తమ ఇసుజు డి మాక్స్ పికప్‌లు, ఎస్‌యూవీ వాహనాల కోసం ఇసుజు కేర్ ప్రీమాన్సూన్ సర్వీస్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జూన్ 18 నుంచి 24 వరకు జరిగే ఈ ప్రత్యేక సర్వీస్ క్యాంప్ ద్వారా వినియోగదారులకు వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాంప్ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక సర్వీస్ ఆఫర్లు, రాయితీలు కల్పించనున్నారు. క్యాంప్‌లో భాగంగా వాహనాలకు ఉచిత 37 పాయింట్ల సమగ్ర తనిఖీ, లేబర్ ఛార్జీలపై 10 శాతం, విడిభాగాలు, ల్యూబ్రికెంట్లు, ఫ్లూయిడ్స్‌పై 5 శాతం, రీటెయిల్ రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌పై 20 శాతం, ప్రోకేర్ ప్యాకేజీలపై 5 శాతం, పొడిగించిన వారంటీపై 20 శాతం వరకు ప్రత్యేక రాయితీలు అందించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ఆఫర్లు కొన్ని ఎంపిక చేసిన బీఎస్‌వీఐ మోడళ్లకు మాత్రమే వర్తిస్తాయని, నిబంధనలు అమల్లో ఉంటాయని సంస్థ స్పష్టం చేసింది ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నగరాలు కూడా ఇందులో ఉన్నాయి. సర్వీస్ బుకింగ్ కోసం వినియోగదారులు తమ సమీప ఇసుజు డీలర్‌ను గాని, ఇసుజు సర్వీస్ బుకింగ్ పోర్టల్‌ను సందర్శించవచ్చు పేర్కొంది.

## పంట పొలాల సంరక్షణపై రైతు అవగాహన సదస్సు

పుత్తూరు రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:



కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న కీత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం(తిరుపతి) ఆధ్వర్యంలో పుత్తూరు మండలంలోని తొరూరు గ్రామంలో నిర్వహించినట్లు ఆ కేంద్ర వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త రాము కుమార్, అనిల్‌కుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ వ్యవసాయంలో విచక్షణా రహితంగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి సమతుల ఎరువుల వాడకం, భూసార పరీక్ష ప్రాముఖ్యత, జిల్లాకు అనువైన ప్రత్యామ్నాయ పంటలు, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానం, జీవన ఎరువుల వాడకం, కిసాన్ క్రెడిట్ కార్డు, స్కీమ్, సుస్థిర వ్యవసాయ విధాన పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పిం చారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారులు వేణుగోపాల్, కొండయ్య, జోష్న కుమారి, సాయికృష్ణలు రైతుసేవా కేంద్రం సేవలు, రైతు నమోదు సంఖ్య, ఎరువుల పంపిణీ పత్రం, పంటల సాగులో పచ్చిరొట్టి ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. తిరుపతి ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తగా సహజదేవ, జిల్లా వనరుల కేంద్రం అధికారులు వేణుగోపాల్‌రావు, రవిప్రసాద్, మండల వ్యవసాయాధి కారి కొండయ్య, గ్రామీణ ఉద్యాన సహాయకుడుసాయికృష్ణ, ఆత్మ సిబ్బంది జోష్న కుమారి, రైతులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "శ్రీ సీతారామలక్ష్మణులు"

చంద్రగిరి, జూన్ 17 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుచ్చి వాహన సేవ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఓఎస్ దిలీప్‌కుమార్ రెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బత్తలవల్లంలో నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం

వరదయ్యపాలెం, జూన్ 17, ప్రభాతవార్త:

వరదయ్యపాలెం మండలంలోని బత్తలవల్లంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను సత్యవేడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. శంకర్ రెడ్డికి పంచాయతీ అధ్యక్షులు సత్యవేటి సుబ్బు, టీడీపీ నాయకులు నాగేశ్వరరావ్, మురుగేష్, ధరణి యాదవ్, అయ్యప్ప రెడ్డి, ఎల్లా కిషోర్, తడ దిలీప్, నాగరాజు, నాగయ్య, రవి, టీడీపీ నాయకులు శాలువాతో సత్కారించి బాణాసంచా కలుస్తూ ఘన స్వాగతం పలికారు. బత్తలవల్లం పంచాయతీలో ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహాయ సహకారాలతో ఏర్పాటుచేశారు.

## ఉత్తమ ఆవిష్కరణగా శ్రీరామ కళాశాల విద్యార్థి రూపొందించిన ఇన్ఫ్రాబాట్



తిరుపతి విద్య, జూన్ 17 ప్రభాతవార్త

స్థానిక కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి రూపొందించిన వినూత్న ఆవిష్కరణకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తిరుపతిలో బుధవారం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ రూపకల్పనల ప్రదర్శనలో కళాశాలకు చెందిన మూడో సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థి అమన్ రూపొందించిన ఇన్ఫ్రాబాట్ అనే రోబోటిక్ వ్యవస్థ ఉత్తమ ఆవిష్కరణగా ఎంపికైంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రదర్శనను సందర్శించి విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థల నిర్వహణ కోసం రూపొందించిన ఇన్ఫ్రాబాట్ పనితీరును ప్రత్యేకంగా పరిశీలించి, దానిని ఉత్తమ ఆవిష్కరణగా ఎంపిక చేశారు. విద్యార్థి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందకుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వినూత్న ఆవిష్కరణలు చేయడం సంతోషకరమన్నారు. తమ కళాశాల విద్యార్థి రూపొందించిన ఆవిష్కరణ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇన్ఫ్రాబాట్ రోబోటిక్ వ్యవస్థ భూగర్భ డ్రైనేజ్ మార్గాలను తనిఖీ చేయడం, పైపుల్లో ఏర్పడే అడ్డంకులను గుర్తించడం, వాటిని తొలగించడంలో సహాయపడేలా రూపొందించబడిందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో మానవ జోక్యాన్ని తగ్గించి, పారిశుద్ధ్య సిబ్బంది భద్రతను పెంపొందించడంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు కళాశాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పరిశోధన, అభివృద్ధి (రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) విభాగ నిర్వాహకులను, విద్యార్థి అమన్‌ను కళాశాల కార్యదర్శి మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ కె. జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వాసు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# తిరుపతి డివిజన్

## ఓటర్లకు గణన ఫారాలు అందించిన ఐటిడిపి నేత



పుత్తూరు, జూన్ 17 ప్రభాతవార్త :

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునిసిపాలిటీలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లలో బుధవారం ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, 74వ బూత్ ఇన్‌ఛార్జ్ గాలి గోపినాథ్ పాల్గొని ఓటర్లను చైతన్యపరిచారు. బిఎల్ఓ శాంతి, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఈశ్వర్‌యాదవ్‌లతో కలిసి సర్ ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు అందించారు. గణన ఫారాలను జాగ్రత్తగా పూర్తి చేసి సంబంధిత బిఎల్ఓలకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సదాశివేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యురాలు చిలకమ్మ, టిడిపి నాయకులు కనకయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరగాలి

– మునిభాస్కర్‌రాజు



విజయపురం, జూన్ 17 ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ప్రస్తుతం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరగాలని టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు పేర్కొన్నారు. బుధవారం విజయపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలతో పాటు బీఎల్ఏలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి నేరుగా ఓటర్లను కలిసి కచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇందుకు అర్హులైన ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని అందుకే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్య బలోపేతానికి తమవంతు బాధ్యతగా తీసుకోవాలన్నారు.

## హంసవాహనం విహరించిన పరాశారేశ్వరుడు



నారాయణవనం, జూన్ 17 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం చంపకవల్లీ సమేత పరాశారేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం రాత్రి హంసవాహనంపై స్వామి, అమ్మవార్లు విహరించారు. రాత్రి 7గంటలకు స్వామి, అమ్మవార్లను హంసవాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. అంతకుముందు ఉదయం ఆలయంలో శుద్ధి, నిత్య కైంకర్యపూజా కార్యక్రమాలను నిర్వహించిన అభిషేకం అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

నారాయణవనం, జూన్ 17 ప్రభాతవార్త :



మండలంలోని తిరువట్యం పంచాయతీ దళితవాడకు చెందిన కంబుకుట్టి రఘు(44) కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం జరిగింది. ఎస్ఐ గిరిబాబు ఇచ్చిన సమాచారం మేరకు.. ఆత్మహత్యకు గురైన రఘు కుటుంబంలో ఏర్పడిన చిన్నచిన్న సమస్యలతో తాగుడికి బానిసయ్యాడు. ప్రతి రోజు మద్యం సేవించడం వల్ల కడుపులో ఏర్పడిన పుండుతో కొద్ది రోజులుగా నొప్పి అధికమైనట్టు అతని అన్న శివయ్య ఫిర్యాదు ఇచ్చినట్టు ఎస్ఐ తెలిపారు. మంగళవారం రాత్రి 11గంటల ప్రాంతంలో ఇంట్లో భార్య, పిల్లలు నిద్రపోయిన ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకొని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం ఉదయం కేసు నమోదు చేసిన తర్వాత పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బందువులకు అప్పగించారు. మృతునికి భార్య పిల్లలు వున్నారు. ఆయన మృతితో మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, నాయకులు తిరువేంగడం, రజిని, చీరాలయ్య, శేఖర్, బాలాజీ, నాగూరుతో పాటు గ్రామస్తులు ఘన నివాళి అర్పించారు.

## ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖకు పుస్తకాల విరాళం

తిరుపతి విద్య, జూన్ 17 ప్రభాతవార్త



తిరుపతిలోని ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖకు ఓ దాత విలువైన గ్రంథాలను విరాళంగా అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో సుమారు 500 విలువైన పుస్తకాలతో పాటు ఒక బీరువాను కూడా తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ రాజేశ్వరమ్మకు అందజేశారు. ఎస్వీయూ తెలుగు విభాగంలోనే పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసి, అదే విభాగంలో సుదీర్ఘకాలం అధ్యాపకుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి ఈ విరాళాన్ని అందించారు. పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా, తెలుగు అకాడమీ ప్రాంతీయ సమన్వయకర్తగా (రీజినల్ కోఆర్డినేటర్), అలాగే శ్వేత ప్రత్యేక అధికారిగా (స్పెషల్ ఆఫీసర్) పనిచేసిన కాలంలో తాను వ్యక్తిగతంగా సేకరించిన గ్రంథాలను తెలుగు విభాగానికి అందజేస్తున్నట్లు ప్రొఫెసర్ ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ రాజేశ్వరమ్మ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## టీటీడీ జూనియర్ కళాశాలల్లో రెండో విడత ప్రవేశాలు ప్రారంభం..

### తొలిరోజే 108 మందికి అడ్మిషన్లు



తిరుపతి విద్య జూన్ 17 ప్రభాత వార్త

టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాల రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. తొలి రోజే ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీడబ్ల్యు (శ్రీ పద్మావతి మహిళా) జూనియర్ కళాశాలల్లో మొత్తం 108 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్వీ జూనియర్ కళాశాలలో 41 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 67 మంది విద్యార్థినులు అడ్మిషన్లు పొందారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు కళాశాలలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, నియమ నిబంధనలు, హాజరు విధానం, విద్యా ప్రమాణాలపై అధికారులు అవగాహన కల్పించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు అదే రోజు నుంచి తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. రెండో విడత ప్రవేశాల ప్రక్రియ శుక్రవారం వరకు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. మిగిలిన సీట్లకు అర్హత సాధించిన విద్యార్థులు నిర్ణీత గడువులోపు అవసరమైన ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరై ప్రవేశాలు పొందాలని సూచించారు. టీటీడీ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులో ఉండటంతో ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాల కోసం ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు తెలిపారు.

**CHANGE OF SURNAME**

● I,KONDANDA SUDHAKARA (Old Name), S/o KODANDA VENKATAMUNI,R/at KODEKAMBAMVARIPALLI,Thippireddygaripalli (P) Chinnagottigallu (M), Tirupati Dist,A.P. have changed my name and surname to KODHANDA SUDHAKAR. Henceforth, I shall be known as KODHANDA SUD-

# నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



నాయుడుపేట, జూన్ 17 ప్రభాతవార్త : ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. నాయుడుపేట లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లోని మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు, నిరంతర తాగునీటి సరఫరా,ప్రతి కొళాయికి ట్యాపుల ఏర్పాటు, ట్యూబ్‌లైట్లు,ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడీ బల్బుల అమరిక, వంటగదిలో ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఏర్పాటు,స్టోర్‌రూమ్‌కు మెష్ ఏర్పాటు,కిటికీలకు దోమల నివారణ మెష్‌లు,తలుపుల మరమ్మత్తులు, గదుల్లో లీకేజీల నివారణ,ఫ్లోరింగ్ పనులు,ఆర్ఓ త్రాగునీటి ప్లాంట్ వంటి అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.అందరూ క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థినులను ప్రోత్సహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.కనీస మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తు పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా వినియోగించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ, మరమ్మత్తు పనుల్లో నాసిరకం మెటీరియల్‌ను ఉపయోగించరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి హరీష్, నాయుడుపేట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ పఠిలుల్లా,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ సాంఘిక సంక్షేమ అధికారిణి లక్ష్మిరాజ్యం, వార్డెన్లు సరిత, ఉమ, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 18న స్వర్ణ ప్రసన కార్యక్రమం

నాయుడుపేట, జూన్ 17 ప్రభాతవార్త: పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు వీధిలో గల శతాయు ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ఈనెల (జూన్) 18 తేదీ గురువారం స్వర్ణ ప్రసన కార్యక్రమం జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు ఎం అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వర్ణ ప్రసన పురాతన ఆయుర్వేద ప్రక్రియ అని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.దీనిని బాలలలో రోగ నిరోధక శక్తిని,మేధస్సు ను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారని అన్నారు. స్వర్ణ ప్రసన ఉపయోగించడం వలన రోగ నిరోధక శక్తిని పెంచడం,జీర్ణక్రియను మెరుగుపరచడం, జ్ఞాపకశక్తిని పెంపొందించడం మరియు బాలల సమగ్ర అభివృద్ధిని సపోర్ట్ చేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ ప్రసనను పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఇవ్వవచ్చని తెలిపారు. ఇది సాధారణంగా ప్రతి నెలా వచ్చే పుష్య నక్షత్రం రోజున ఇస్తారని అన్నారు. స్వర్ణ ప్రసనలో ఉన్న స్వర్ణ భస్మం (బంగారు బూడిద), తేనె, నెయ్యి, వచ, బ్రహ్మి, శంఖ పుష్పి వంటి ఇతర ఔషధ పదార్థాలు కూడా జ్ఞాపకశక్తి, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగ పడతాయన్నారు. ఆయుర్వేద పుస్తకాల ప్రకారం స్వర్ణ ప్రాశన యొక్క ప్రయోజనాలలో మెరుగైన రోగ నిరోధక శక్తి,మెరుగైన మేధస్సు,మంచి జీర్ణక్రియ,శారీరక బలం మరియు సమగ్ర ఆరోగ్యం ఉన్నాయని తెలియజేశారు. ఈ నెల జూన్ 18 వ తేదీన శతాయు ఆయుర్వేదిక్ హాస్పిటల్లో జరుగనున్న స్వర్ణ ప్రసన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనిల్ కుమార్ కోరారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు



సూళ్లూరుపేట, జూన్ 17 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఇంటర్, టెన్త్ పరీక్షలలో విశేష ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వినిశక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు బహుమతులను బుధవారం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐదుగురు మందికి, ఉన్నత పాఠశాలలో ఐదు మందికి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఐదు మందికి ఈ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రథమ ప్రోత్సాహక బహుమతి కింద పదివేల రూపాయలు, రెండవ ప్రోత్సాహ బహుమతి కింద 7500, తృతీయ ప్రోత్సాహక బహుమతి కింద 5000 రూపాయలను విద్యార్థులకు అందజేశారు. అలాగే తల్లిదండ్రులు లేని నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సూళ్లూరుపేటకు చెందిన ప్రస్తుతం అమెరికాలో ప్రముఖ హృద్రోగ నిపుణులుగా పేరుందిన వాసం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (వినిశక్ ఫౌండేషన్) వారి దాతృత్వంతో ఈ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

**కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్‌లో...**

## మెరైన్ పోలీస్, మత్స్య శాఖ అధికారులు



వాకాడు, జూన్ 17 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ వివిధ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మెరైన్ పోలీస్ శాఖ, మత్స్యశాఖ, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమిళనాడు బోట్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సముద్ర జలాల్లోకి అక్రమ చొరబాటు విషయమై చర్చించి శాఖ అధికారులకి తగు చర్యల నిమిత్తం తమిళనాడు, పాండిచ్చేరి కడలూరు బోట్లు ఆంధ్ర ప్రదేశ్ సముద్ర జలాలలోకి అక్రమ చొరబాటు జరగకుండా పెట్రోలింగ్ బోట్ ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. పెట్రోలింగ్ విధులు నిర్వహించుటకు సంబంధిత శాఖ అధికారుల నుండి సిబ్బందిని కేటాయింపు చేసి అక్రమ బోట్లలను చొరబరకుండా అరికట్టవలసినదిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి మత్స్యశాఖ వారు డిడి ఫిషరీస్, తిరుపతి వారు పెట్రోలింగ్ బోట్‌ని బోట్ నెం.ఐఎన్‌డి ఏపి ఎన్ఎం ఎంఎం 793 కృష్ణపట్నం పోర్ట్, ముత్తుకూరు వద్ద సిద్ధం చేసారు. ఈ పెట్రోలింగ్ బోటు ఈ రోజ ఉదయం 8 గంటలకు పెట్రోలింగ్ బోట్ నందు పెట్రోలింగ్ డ్యూటీకి కృష్ణపట్నం పోర్ట్ నుండి బయలుదేరి వైటికుప్పం, వాకాడు మండలం వరకు గస్తీ నిర్వహించారు. ఇందులో శ్రీహరికోట మెరైన్ సిఐ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రఘు, మెరైన్ పోలీస్, మత్స్యశాఖ సాగరమిత్ర స్వరాజ్, మనోజ్, వెంకటరమణ వారు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గస్తి నిర్వహిస్తారని తెలిపారు.

## అధునాతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం





సూళ్లూరుపేట, జూన్ 17 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ సూళ్లూరుపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాల అండ్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం పూర్వపు విద్యార్థుల సంఘ కార్యదర్శి డాక్టర్ అనురాధ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురుపూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పాటు చేసిన అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని భవిష్యత్తుకు విద్యార్థులు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలకుదీటుగా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుడాక్టర్ ఏ శ్రీనివాసులు,ఎల్ శ్రీనివాసులు, కోశాధికారి బి. ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు వి.శివకుమార్‌రెడ్డి, ఉప కార్యదర్శి ఉస్మాన్ భాష,అనిల్ కుమార్ రెడ్డి,డాక్టర్ సాయిరాం,ఐతా శ్రీధర్, కాళంగి ప్రభాకర్, తేరే వీరయ్య,పార్థసారధి రెడ్డి, లోకేష్ కళాశాల ప్రిన్సిపల్ శ్యాం, హై స్కూల్ హెడ్మాస్టర్ కె.శ్రీనివాసులు రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మృదుల తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దృష్టికి మామిడి రైతుల సమస్యలు

**- అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ఛైర్మన్ అభిషేక్ దేవ్**



చిత్తూరు, జూన్ 17 ప్రభాతవార్త: దక్షిణాది రాష్ట్రాల్లో మామిడి రైతులతో పాటు పల్ప్ ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఇటు మామిడి రైతులు, అటు పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వ సంస్థ అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ఛైర్మన్ అభిషేక్‌దేవ్ అన్నారు. చిత్తూరులోని కెబిఆర్ మ్యాంగో భవన్‌లో బుధవారం ఆల్ ఇండియా ఫుడ్ ప్రాసెసర్స్ అసోసియేషన్(ఎఐఎఫ్‌పిఎ) ఆధ్వర్యంలో మామిడి గుజ్జు ఎగుమతి దారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 80 మంది ఎగుమతిదారులు, ఉత్పత్తి దారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మామిడి గుజ్జు ఎగుమతుల్లో ఎదురవుతున్న కష్టనష్టాలు, ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోవడం, రైతులు పండించిన మామిడికి సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వంటి అంశాలపై చర్చించారు. ఈ విషయాలను రాష్ట్రాల ప్రతినిధులు, ఎగుమతిదారులు ఎపిఇడిఎ ఛైర్మన్‌కు క్షుణ్ణంగా వివరించి ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుని ఇటు మామిడి పల్ప్ ఫ్యాక్టరీలు, అటు మామిడి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. దీనిపై ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వ సంస్థ అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ఛైర్మన్ అభిషేక్‌దేవ్ మాట్లాడుతూ పల్ప్ ఫ్యాక్టరీల సమస్యలు, మామిడి రైతులకు గిట్టుబాటు ధర విషయంపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని మామిడి రైతులు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోయారని, వారికి ఈ సీజన్‌లోనైనా మామిడి పంటకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం అందించాలన్నా అందించడానికి సిద్ధంగా వున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే సౌత్ జోన్ ఛైర్మన్ కట్టమంచి గోవర్ధన్ బాబి ఎగుమతిదారులతో మాట్లాడుతూ చిత్తూరు నందు మామిడి గుజ్జును ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. చిత్తూరులో ఈ తరహా సమావేశం మొదటిసారిగా నిర్వహించడంతో వివిధ రాష్ట్రాల నుండి ఈ సమావేశానికి హాజరైన ఎగుమతిదారులకు చిత్తూరులో లభించే నాణ్యమైన మామిడి గుజ్జు గురించి, ఇక్కడ వున్న ఫ్యాక్టరీల వివరాలను గోవర్ధన్ బాబి వివరించారు. రానున్న రోజుల్లో చిత్తూరులో ఈ తరహా సమావేశాలు నిర్వహించడం ద్వారా ఇటు పరిశ్రమలకు, ఇటు మామిడి రైతులకు ఉపయోగకరంగా వుంటుందని కట్టమంచి గోవర్ధన్ బాబి పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా ఎగుమతుల్లో ఉత్పన్నం అయ్యే సమస్యలను అప్పటికప్పుడు గుర్తించి పరిష్కార మార్గాలు అన్వేషించడంతో పాటు ప్రభుత్వాల నుండి పరిశ్రమలకు కావాల్సిన సహాయ సహకారాల గురించి తెలియజేయవచ్చునన్నారు. ఈ సమావేశంలో ఎఐఎఫ్‌పిఎ ఛైర్మన్ రాఘవ్ జుఞ్డ్లీ, సౌత్ జోన్ ఛైర్మన్ కట్టమంచి గోవర్ధన్ బాబి, సెక్రటరీ అలోక్ బిసారియా, చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమల సంఘం అధ్యక్షులు రఘురాం చౌదరి, సెక్రటరీ సుదర్శన్, క్రిష్ణగిరి పండ్ల పరిశ్రమ సెక్రటరీ మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

## హోం గార్డులను సన్మానించిన ఛైర్మెన్



శ్రీకాళహస్తి,జూన్ 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో రేయిం బవళ్లు విధి నిర్వహణలో తల మునకలై అభివృద్ధిలో భాగస్వాములైన హోంగార్డులను సత్కరించటం తన అదృష్టంగా భావిస్తున్నానని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన తన ఛాంబర్‌లో సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో శ్రీకాళహస్తీశ్వరాలయం మొదటి స్థానం సాధించిన సందర్భగా రక్షణ కవచంలా ఉంటూ భక్తులకు రక్షణ కల్పించటంలో జవాబుదారి తనంతో వ్యవహరిస్తున్నారని అభినందించారు. ఆలయంలో భక్తుల రక్షణ, మౌళిక సదుపాయాల కల్పన,ఆలయ,పరిసరాల పరిశుభ్రత విషయంలో భక్తులకు సౌకర్యాలు తదితర అంశాలకు సంబంధించి ప్రథమ స్థానం సాదించటం ఓ శుభసూచకమన్నారు.పోలీసు వ్యవస్థలో హోం గార్డులు వెన్నుముక అన్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పండుగ సమయాల్లో మన ఆలయాలకు వచ్చే భక్తుల భద్రతకు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు పోలీసులు, హోంగార్డులు అందించే సేవలు అనిర్వచనీయం అన్నారు.ఈ సందర్భంగా వారిని సత్కరిస్తూ బహుమతులను ఛైర్మెన్ కొట్టెసాయి అందించారు.

## గంజాయి స్మగ్లరు అరెస్టు - రెండు కేజీల గంజాయి



సత్యవేడు, జూన్ 17 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసులు గంజాయి మాధక ద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల డీఎస్పీ సూచనలతో సీఐ మురళీ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఒక పక్క గంజాయి వినియోగానికి యువత బానిస కాకుండా ప్రతిరోజు ఎంపిక చేసుకున్న గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో పక్క గంజాయి వినియోగం, విక్రయం, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి స్మగ్లర్ భరతం పడుతున్నారు. ఎస్ఐ సాయినాథ్‌చౌదరి, అదనపు ఎస్ఐ లావణ్య వివరణ మేరకు పోలీసు బృందాలుగా జూన్ 17న ఇందిరపురం సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో వారి వద్ద రెండు కేజీల గంజాయి బయట పడింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం ఇందిరాపురంకు చెందిన డీసీ సుధాకర్(26) నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏది ఏమైనప్పటికీ గంజాయి వినియోగం విక్రయాలపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచుతున్నారు. దీనిపై సమాచారం ఎవరైనా ఇచ్చినా వారి వివరాలను గోప్యంగా ఉంచి విచారణ చేస్తామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్, ఈశ్వర్‌రెడ్డి, చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇవిరా గ్లోబల్ ప్రీస్కూల్ ప్రారంభం

**చంద్రగిరి, శ్రీకాళహస్తి, పూతలపట్టు ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం**



తిరుపతి విద్య,జూన్ 17 ప్రభాతవార్త: వేదాంతపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇవిరా గ్లోబల్ ప్రీస్కూల్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహానగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రీమియం ప్రీస్కూల్‌ను తిరుపతిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో చిన్నారులకు అంతర్జాతీయ స్థాయి విద్యా అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యాసంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్కూల్ అధినేతలు జగదీష్, రూపియా మాట్లాడుతూ, తిరుపతిలో మొట్టమొదటి ప్రీమియం గ్లోబల్ ప్రీస్కూల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేశామని తెలిపారు. గ్లోబల్ కరికులం ఫ్రేమ్‌వర్క్, క్రియేటివ్ లెర్నింగ్ స్పేస్, బలమైన కుటుంబ భాగస్వామ్య విధానంతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని చెప్పారు.తమ పాఠశాలలో ప్లే క్లాస్, ప్రీ నర్సరీ, నర్సరీ నుంచి యూకేజీ వరకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. రెండు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అత్యాధునిక విద్యను అందించేందుకు చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాల్లో విశేష అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందాన్ని నియమించినట్లు వెల్లడించారు.తమ పిల్లలకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మంచి భవిష్యత్తును అందించాలని భావించే ప్రతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతలు కేశవులు నాయుడు, లతా దంపతులు, భాను ప్రకాష్ రెడ్డి, నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా చిన్నపిల్లల ఆస్పత్రి పూర్తి చేయాలి-జెఈఓ శరత్

తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి: నిర్మాణంలో ఉన్న పద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి జెఈఓ డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రి భవనం పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల వేగాన్ని మరింత పెంచేందుకు అవసరమైన నిపుణులు, కార్మికులు, నిర్మాణ సామగ్రిని తక్షణమే సమకూర్చాలన్నారు.

# సూళ్లూరుపేట డివిజన్

## సూళ్లూరుపేట, తడ ఎంపీడీవోలపై సస్పెన్షన్ వేటు

సూళ్లూరుపేట, జూన్ 17 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, తడ ఎంపీడీవోలను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో స్వచ్ఛ రథాల పనితీరుపై సరైనపర్యవేక్షణ లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేయడంలో విఫలం కావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సూళ్లూరుపేట ఎంపీడీవో ఏవి మురళీకృష్ణ, తడ ఎంపీడీవో బి శేఖర్ నాయక్‌లను సస్పెండ్ చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఒకేసారిగా ఇద్దరు ఎంపీడీవోలను సస్పెండ్ చేయడం అధికార వర్గాలలో చర్చనీయాంశంగా మారింది.

## పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

**-గుడులే లక్ష్యంగా రెచ్చిపోతున్న దొంగలు**



దొరవారిసత్రం, జూన్ 17 ప్రభాతవార్త: దొర వారిసత్రం మండలం వేయడంబాక పాలెంపాడు గ్రామాల్లో దొంగలు మంగళవారం అర్ధరాత్రి ఊరు చివర వెలసి ఉన్న చింతాలమ్మగుడి, మాతమ్మ గుడిలో చోరీకి పాల్పడ్డారని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని చేరుకున్న ఎస్సై క్లూ టీం సహాయంతో వేలిముద్ర సేకరణ చేపట్టారు. మండలంలో దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి ఈ మండలాన్ని లక్ష్యంగా చేసుకొని దొంగలు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. వేణుంబాక మాతమడుల్లో సుమారు మూడుసార్లు విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అదే ఊరికి సంబంధించిన మరొక గుళ్లో వెండి కూడా వెతికెళ్లారని గ్రామస్తులు పోలీసులకు తెలిపారు. గతంలో ఐ పాలెం గ్రామంలో వేర్వేరు ఇంట్లో కూడా దొంగతనాలు జరిగాయని, కేసు నమోదు విషయం తెలిసినట్లు తెలిపారు. రెండు రోజులు ముందు పట్టపగలే నెలబల్లి గ్రామంలో ఒక పల్సర్ బైకును దొంగలు తీసుకెళ్ళిన విషయం తెలిసిందే. గతంలో శ్రీధనమల్లి మినమలమూడి అక్కరపాక మండలంలో గుడిలో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. కేసులు నమోదు చేస్తున్నారే కానీ ఒక దొంగను పట్టుకున్న దాఖలు ఎక్కడా లేదని మండలంలోని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు.

## అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం : ఎమ్మెల్యే విజయశ్రీ



నాయుడుపేట, జూన్ 17 ప్రభాతవార్త: నాయుడుపేట మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ రోడ్డు పనులు పూర్తయితే స్థానిక ప్రజలు, వాహనదారులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు వేలూరు మురళి రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి, వేలూరు సాయి గిరిధర్ రెడ్డి పూజ కార్యక్రమాలు నిర్వహించి సిమెంట్ రోడ్డు పనులను మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో వికెఆర్ బ్రదర్స్ సివిల్ కాంట్రాక్టర్స్ పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టేటి రేవతి హైమావతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ ఆపాలి : సిఐటియు

నాయుడుపేట, జూన్ 17 ప్రభాతవార్త: ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూన్ 22, 2026న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల పాదయాత్ర, ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాలు కార్మికుల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 22న విజయవాడలో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ నివాసం వరకు నిర్వహించనున్న పాదయాత్రలో పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి ముకుంద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయుడుపేట మున్సిపాలిటీ నాయకులు శ్రీనివాసులు కాలేషా బాయ్ వెంకటాద్రి సీనయ్య నాయుడుపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ఎన్ఎంఆర్, డైలీవేజ్ మరియు ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

వెంకటగిరి, జూన్ 17 ప్రభాతవార్త:ఎస్ఐఆర్ సర్వేను బిఎల్‌వోలు విజయ వంతంగా నిర్వహించాలని తహసిల్దార్ పి.శిరీష కోరారు. మండలంలోని చిలకపాడు గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఈఎఫ్ఎస్ ఫాన్స్ పంపిణీ చేయాలని సూచించారు. ఫాన్స్‌ను ఏ విధంగా ఫిలప్ చేస్తున్నారు పరిశీలించారు. త్వరగా ఈఎఫ్ఎస్ ఫామ్స్ ఫిల్ అప్ చేయాలని సూచించారు. గ్రామాల జరుగుతున్న రీ సర్వే పరిశీలించారు. రీసరేను పక్కాగా నిర్వహించాలని సర్వేలకు సూచించారు. ఆర్ ఐ రాజేష్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు




వెంకటగిరి, జూన్ 17 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై చర్యలు చేసుకుంటామని తహసిల్దార్ పీ. శిరీష హెచ్చరించారు. చిలకంపాడు, మన్నెగుంట సర్వే నంబర్ 118, 27,28 లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని చెప్పారు. బోగస్ పట్టాలతో వెంకటగిరి పట్టణ, గ్రామాల్లో కొందరు అదాచేదిగా ఆక్రమిస్తున్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను కొందరు రెవెన్యూ అధికారుల అండతో కబ్జా చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొదల నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ కూడా ఏర్పడి భూముల కబ్జాపై గుణతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. పట్టణంలో విలువైన స్థలాలను కొందరు కబ్జాలు చేస్తున్నారు. పట్టణంలోని బొగ్గుల మెట్టలో ఉన్న ఒకటిన్నర ఎకరాల భూమిని కొందరు అధికారులు అనధికారికంగా విక్రయించినట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ కళాశాల, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్లేగ్రౌండ్ కూడా ఆక్రమించినట్లు విమర్శలు వచ్చాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ వారు భూముల రక్షణ పై పోరాటం చేస్తున్నారు. కొందరు ప్రభుత్వ భూములను కొని నష్టపోతున్నారు. ఎన్జీవో కాలనీలో వదిలిన ఒకటిన్నర ఎకరా భూమిని కూడా బోగస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉన్నతాధికారులైన చర్య తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## అదృశ్యమైన బాలుడు ఆచూకీ లభ్యం



బాలాయపల్లి, జూన్ 17 ప్రభాతవార్త: మండలంలోని జయంపు గ్రామానికి చెందిన చిత్తూరు నరసింహులు ఆచూకీలభ్యం అయినట్లుఎస్సై కామినేని గోపి తెలిపారు. ఈనెల రెండో తేదీ నరసింహులు అదృశ్యం అయ్యాడు. అదృశ్యమైన బాలుడిని దుగ్గిరాలలో గుర్తించామని చెప్పారు. అదృశ్యమైన బాలుడు నరసింహులుని సంరక్షణకు అప్పగించాము అని వివరించారు.

